జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం | 05 | జూన్ | 2025 | పేజీలు: 15

## కంటోన్మెంట్ జ్యోతి కాలనీలో 50 లక్షల అభివృద్ధి పనులు..

జ్యోతి కాలనీలో మంచి నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్..

2



# ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై రైతుల ఆగ్రహాం

- ఫ్యాక్టరీ సామాగ్రి ధ్వంసం
- కూలీల షెడ్లకు నిప్పు
- పలు జేసీబీలపై రాళ్ళతో దాడి
- పెద్దసంఖ్యలో మోహరించిన పోలీసులు



**గద్వాల డివిజన్, జూన్ 04(ప్రజాజ్యోతి):** తమ గ్రామ పరిసరాలలో ప్రాణాంతకమైన ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం పై ఆగ్రహంతో ఊగిపోయిన ప్రజలు రైతులు విద్వాంసం సృష్టించిన సంఘటన జోగులంబా గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామం వేదికైంది.

వివరాలు ఇలా ఉన్నాయి. గత సంవత్సరంలో రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామ పరిధిలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.యాజమాన్యం పనులు మొదలుపెట్టగా ఆ గ్రామానికి ..మిగతా 2లో



## అందుబాటులోకి తూర్పార యంత్రాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, జూన్04(ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా రైతుల ప్రయోజనాల మేరకు అందుబాటులోకి ధాన్యం తూర్పాల్ పట్టే యంత్రాలు, తేమ శాతాన్ని తగ్గించే యంత్రాలు వచ్చే సీజన్ నుండి అందుబాటులోకి ఉంచుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ వ్యవసాయ ..మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### పకడ్బందీగా 'బడిబాట'

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యం

జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

2





## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి,జూన్ 04(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తునందున ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని ..మిగతా 2లో

# అందుబాటులోకి తూర్పార యంత్రాలు

**మొదటి పేజీ తరువాయి...**

మార్కెట్లో ప్యాడి క్లీనర్స్, ప్యాడి డ్రైయర్ పనితీరును పరిశీలించారు. బుధవారం మెదక్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్దకు ప్రభుత్వం ద్వారా జిల్లాకు 6 ప్యాడి క్లీనర్స్, ప్యాడి డ్రైయర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద అదనపు కలెక్టర్ నగేష్, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, జగదీష్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారి యాదయ్య, అగ్రికల్చర్ వ్యవసాయ సెక్రెటరీ లు సంబంధిత అధికారులతో కలిసి వడ్లు తూర్పాల్ పట్టే యంత్రాలు, ధాన్యం తేమ శాతం తగ్గించే యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూర్పార పట్టి తాలు, తప్ప లేకుండా చేసుకునేందుకు, ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం 01, (06) ప్యాడి క్లీనర్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో రైతులకు వచ్చే సీజన్ నుండి ఈ యంత్రాలు అందుబాటులోకి ఉంచుతామని

చెప్పారు. మూడు ప్యాడి క్లీనర్స్ మెదక్ మార్కెట్ యార్డ్ కు, మరొక మూడు ప్యాడి క్లీనర్స్ రామాయంపేట మార్కెట్ యార్డుకు రావడం జరిగిందన్నారు.

గతంలో ఒక ఎకరం ధాన్యం ఎగర బోతకు నాలుగు ఐదు కూలీలు గాలి అనుకూలతను బట్టి నిర్వహించే వారని తెలిపారు.

ధాన్యం తూర్పాలు బట్టే యంత్రం ద్వారా సునాయాసంగా గంటకు రెండు నుంచి రెండున్నర ఎకరాలు ఒక మనిషి సహాయంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని శుభ్రపరచవచ్చు అని తెలిపారు. ఇది రైతులకు ఎంతో మేలు చేకూర్చుందని చెప్పారు.

ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం రైతులు పండించిన ధాన్యాన్ని వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో ధాన్యం ఆరబెట్టే విషయంలో రైతులు చాలా ఇబ్బంది పడతారని ఈ యంత్రం వల్ల వడ్ల లో ఉన్న తేమ శాతాన్ని అనుకున్న సమయానికి తగ్గించి రైతులు తొందరగా ధాన్యాన్ని విక్రయించే విధంగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ జ్యోతి కాలనీలో 50 లక్షల అభివృద్ధి పనులు..




**సికింద్రాబాద్ /కంటోన్మెంట్, జూన్4 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని ఐదవ వార్డు లోని జ్యోతి కాలనీలో 50 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో మంచి నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులు చేస్తున్నారు ఈ కార్యక్రమానికి బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ లు ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా బానుక నర్మద మాట్లాడుతూ ఎంపీ , ఎమ్మెల్యే లు గెలిచి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో వీరి ఇద్దరి సహకారంతో కంటోన్మెంట్ ను అభివృధి పథంలో నడపటానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏం. రాజ్ కుమార్ , ఏ ఈ ఎన్. ఎస్. శశాంక్, బిజెపి కన్వీనర్ విజయానంద్,సీనియర్ నాయకులు టోపీ శంకర్,సత్తి రెడ్డి, విజయరామారాజు, రాజ్ మల్లేష్ నగేష్ ముదిరాజ్ , కాలనీ వాసులు పరశు రామ్,సురేష్,శేఖర్ రెడ్డి, ఏ పి రావు,రమాకాంత్, శ్యామ్,సురేష్ భోస్లే,జీవన్ గౌడ్,శ్రీకాంత్ తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### పకడ్బందీగా 'బడిబాట'

### బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యం

### జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, జూన్ 04(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య, అందుతుందని బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.

ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయని అందుకనిగుణంగా జిల్లాలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం,మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు.నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం,గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశామని తెలిపారు.ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు.

జూన్ 5న,మండల,పాఠశాల స్థాయి సమావేశాలు నిర్వహించాలన్నారు.బాధిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 6న.జిల్లాలోని ప్రతి పాఠశాల స్థా యిలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పించాలని,7న,ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలని,7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం,అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించి,విద్యా రిజిస్టర్‌లో మార్పులు చేసి 5వ,7వ, తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు చేయించాలన్నారు.గత సంవత్సరంలో తక్కువ నమోదు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఈ విద్యాసంవత్సరంలో నమోదు పెంచడానికి కృషి చేయాలన్నారు.బాల కార్మికులను గుర్తించి,వారిని చదువుకునేలా చేసి పుస్తకాలు,ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉంచుకోవాలని,11న,తరగతి గదులను శుభ్రం చేయడం,మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,12న, పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశమై ఇతర విద్య ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులకు తెలపాలన్నారు.13న,విద్యార్థులను బడికి రప్పించడం,సామూహిక విద్యాభ్యసం నిర్వహించాలన్నారు.17న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలని,18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన,మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలని,19న,

బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు.

### ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య

# గణనీయంగా పెరిగేందుకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విద్యా సంవత్సరం 2025 26 బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు వారితో పాటుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని వివరించారు. ప్రతి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి బాల బాలికలను పాఠశాలలో చేర్పించేటట్లు చర్యలు తీసుకుని బాల కార్మికులు, బడిబయట పిల్లలు లేకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు ప్రతి పాఠశాలలో విద్యార్థులు యొక్క నమోదును పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చుట్టుపక్కల ఉండే పిల్లలు ఎక్కువగా పాఠశాలకు వచ్చే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమంలో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్నటువంటి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలకు చేరి ఉన్నాయి, వీటన్నిటిని పాఠశాల ప్రారంభం నాడు అనగా ఈనెల 12 నాడు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. పాఠశాలలో మిగిలిపోయినటువంటి బియ్యం క్వాలిటీని పరిశీలించి వాటిని తిరిగి వాడటానికి అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. పిల్లల విద్యా ప్రమాణాలు పెరగాలంటే గుణాత్మకమైన విద్యతోపాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రోగ్రెస్ ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రైతు ఆత్మహత్య కుటుంబాలను అన్ని సర్టిఫికెట్ లు ఆదార్,కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ ,మరణ ధృవీకరణ సర్టిఫికెట్, కులం, ఆదాయ సర్టిఫికెట్ లను జత చేస్తూ ప్రపోసే చేయగలిగితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హత కలిగి ఉంటారని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయం పొందే విధంగా దరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశం లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిఇఓ రేణుక దేవి, ఎంపీడీవో ఎమ్మార్వో ఏపీఎంస్ మున్సిపల్ కమిషనర్లు, ప్రిన్సిపల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై

# రైతుల ఆగ్రహం



**మొదటి పేజీ తరువాయి...**

చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు ఫ్యాక్టరీ వల్ల కలిగే దుష్పరిణామాలు తెలుసుకొని ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వానికి అధికారులకు విన్నవించారు. అనంతరం నిరసనలు ధర్నాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేయడంతో పనులను ఫ్యాక్టరీ యాజమాన్యం ఆపివేశారు. కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న యాజమాన్యం గత సోమవారం రాత్రి భారి వాహనాలు పెద్ద సంఖ్యలో కూలీలతో తిరిగి ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈవిషయం ప్రజలకు తెలియడంతో బుధవారం పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు. ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. పోలీసులు పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ ప్రజలను నిలువరించలేక పోయారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఆగ్రహాం చెందిన రైతులు యాజమాన్యం పంపిన సిబ్బందిని కూలీలను తరిమి వేశారు. కూలీలా షెడ్లకు నిప్పంటించారు. పలు జేసిబి లను రాళ్ళతో దాడిచేసి పాక్షికంగా ధ్వంసం చేశారు. దీంతో పెద్ద ధన్వాడ పరిసరప్రాంతాలలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పలువురు ఆందోళనా కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నాట్టు సమాచారం. ఫ్యాక్టరీ నిర్మాణ ప్రాంతంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకటరెడ్డి

### శంషాబాద్ మండలం నర్కుడ, శంకరపూర్ గ్రామాల్లో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న ఆర్డీవో వెంకట్ రెడ్డి





**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం చేపడుతున్న రైతు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి తెలిపారు.బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ, శంకరపూర్ గ్రామాల్లో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని రైతుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్న రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులకు పలు సూచనలు, సలహాలను చేసారు. డాక్యుమెంట్లు లేనివారు, పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి అనేక సమస్యలు ప్రజలు రెవెన్యూ సదస్సులో దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపుగా పరిష్కరించే విధంగా సదస్సులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఏ విధంగా పరిష్కారం చేయాలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సదస్సులు ఉపయోగపడతాయో వాటి తీరును వివరించారు. భూ సమస్యలపై ఎక్కువగా తప్పుల సవరణలు, విరాసత్ పిటిషన్లు వస్తున్నాయని తెలిపారు. మరికొన్ని భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిప్యూటీ తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, సారిక, జూనియర్ అసిస్టెంట్లు ఓం ప్రకాష్, దేవేందర్, సలీం, రికార్డు అసిస్టెంట్లు శివ, నరసింహ, ఆపరేటర్లు సుధీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు

## 125 గ్రాముల గంజాయి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఇంచార్జ్ సిఐ శ్రీనివాస్



**తాండూర్ జూన్ 4 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ మియా అనే వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడనే నమ్మదగిన సమాచారంతో తాండూర్ ఎక్సైజ్ శాఖ ఇన్చార్జి సీఐ శ్రీనివాస్ బృందం, అలాగే వికారాబాద్ డిటిఎఫ్ బృందం ముక్కుమ్మడిగా దాడి చేసి 125 గ్రాముల ఎండు గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఇట్టి వ్యక్తి గంజాయిని ఇతర ప్రాంతం నుంచి తీసుకువచ్చి నిత్యం సేవిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. అట్టి వ్యక్తికి సంబంధించిన ఇంటి పరిసర ప్రాంతాల్లో కూడ సోదాలు నిర్వహించగా అక్కడ 125 గ్రాముల ఎండు గంజాయి లభించడం జరిగినదని చెప్పారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం ఎవ్వరైనా వ్యక్తులు గంజాయిని కలిగియుండుట , సేవించుట, ఇతరులకు విక్రయించుట నిషేధం, అలాగే నేరంగా భావిస్తూ అక్రమంగా గంజాయి కల్గిన వ్యక్తి మహమ్మద్ మియా పైన ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ నిషేధిత గంజాయి ఇతర మాదకద్రవలను వాడట నేరం అని తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా ఇలాంటి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కటకటాల్లో కి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు ఆదిశేషురెడ్డి, నిజాముద్దీన్, సిబ్బంది భీమయ్య, రవి కిషోర్, రవి కిరణ్, కుమార్, విష్ణు, శివ ప్రసాద్, హన్మంతు, ఆసిఫా బేగం, రాధిక,మహేందర్, సతీష్ లు పాల్గొన్నారని తెలిపారు.

# జూనియర్ కాలేజ్ భవనాన్ని సందర్శించిన ఏఎంసీ చైర్మన్, సొసైటీ చైర్మన్, సొసైటీ వైస్ చైర్మన్



**బషీరాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బాయ్స్ హై స్కూల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన భవనాన్ని బుధవారం రోజు ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ కృషి ఫలితంతో వెనుకబడిన ప్రాంతమైన బషీరాబాద్ మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూర్ చేయించడం జరిగింది, తాత్కాలికంగా జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ రెండు మూడు క్లాసు రూమ్ లో ఉన్నాయి కాబట్టి సరిపో నీ ఎడల ఉంటే పాత భవనానికి మరమ్మత్తులు చేసి ఈ సంవత్సరం క్లాసులు ప్రారంభించాలని అన్నారు. బషీరాబాద్ మండలంలో ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు మన బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత అడ్మిషన్లు, ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి స్కాలర్షిప్, దూరప్రాంత విద్యార్థులకు బస్సు పాస్ సౌకర్యం కూడా కల్పిస్తారు, ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ సి, ఎంపీహెచ్డబ్ల్యు, తెలుగు ఇంగ్లీష్ మీడియం బోధించడానికి అపారమైన అనుభవం అంకిత భావంగల అద్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని అన్నారు. ఇట్టి విషయంపై పదవ తరగతి పాసైన విద్యార్థి తల్లిదండ్రులు ముఖ్యంగా బాలికలకు తాండూర్ వెళ్లడానికి సమయం మాత్రమే సరిపోతుంది చదువుకోవడానికి సమయం ఉండదు కాబట్టి మన మండల్ హెడ్ క్వార్టర్ లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు జరుగుతున్నాయి తప్పకుండా మీ పిల్లలను మన బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నే చేర్చాలని కోరుతున్నామని అన్నారు. ఈ కళాశాలను మంజూరు చేయించి అధ్యాపకులను కూడా ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని య్యాని మనోహర్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మోమిన్ పేటలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు.





**మోమిన్ పేట్ జూన్(4)( ప్రజా జ్యోతి)** తెలంగాణ శాసనసభ స్పీకర్ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే జనహృదయనేత గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయము 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 18 మంది యువకులు రక్తదానాన్ని ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్లు, పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశంసుభాష్ గౌడ్, సురేందర్, సిరాజుద్దీన్, మహంతు స్వామి, నరసింహారెడ్డి, చంద్రయ్య, సోమారపు రవి, ఏరాజ్ పాష, అప్సర్, ఎజాస్ పటేల్, షానవాజ్,బాల్ రెడ్డి, గిరి సింగ్, లక్ష్మయ్య, వెంకట్ యాదవ్, కృష్ణ ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తా

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :**కార్మికులకు ఏ కష్టం వచ్చినా వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. మేడ్చల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఆర్ జె పి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్" కంపెనీలో వంశీ అనే కార్మికుడు గత ఐదు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ఆర్ జె పి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మానేశారు. వంశీ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు 30,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా వంశీ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వంశీ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి వంశి కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 30,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు వంశీ, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం తీసుకోవాలి

**డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్**



మోమిన్ పేట్ జూన్ 4 ( ప్రజా జ్యోతి ) దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సులో సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కారానికి ఈ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు సునీత రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి మంచి వేదిక

**13 దరఖాస్తులు అందినట్లు వెల్లడించిన తహశీల్దార్**



తాండూర్ జూన్ 4 ప్రజా జ్యోతి :- రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు తక్షణ పరిష్కారానికి మంచి మార్గమని తాండూర్ తహశీల్దార్ తార సింగ్ వెల్లడించారు. బుధవారం రోజు తాండూరు మండలంలోని వీర్సెటిప ల్లి, గోనూర్, మాచనూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇట్టి సదస్సులో గోనూర్, మాచనూరు కు సంబంధించిన రైతులు వివిధ భూ సమస్యలపై 13 దరఖాస్తులు సమర్పించినట్లు తహశీల్దార్ వెల్లడించారు. అదేవిధంగా వీర్సె ట్టిపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తులు ఏమి రాలేవని, మంగళవారం చంద్రవంచ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాహశీల్దార్ లలిత తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకంలో రైతుల పేర్లు తప్పుగా ఉండడం, మోటేషన్, మిస్సింగ్ సర్వే నంబర్లు వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. రైతుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సరైన పత్రాలు జత పరచి ఆన్లైన్లో పొందుపరుస్తున్నామని చెప్పారు. ఇట్టి రెవిన్యూ సదస్సులో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి గ్రామస్తులు మున్యప్ప, కిషోర్,గడ్డం నర్సి రెడ్డి, ఆనంద్, ప్రతాప్ రెడ్డి, మల్లేశం,రాజు,సత్యనారాయణ,ఎర్ర శ్రీనివాస్, ఎన్ టిఆర్ నర్సింహా,పలువురు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో...

# దేశంలో ప్రతి రైతుకు రైతు గుర్తింపు కార్డు

**వ్యవసారంగా అధికారులు నేరుగా రైతులతో ముఖాముఖి**

**రాపోలు గ్రామ క్లస్టర్ ఏఈఓ దివ్య ఫార్మర్ రిజిస్ట్రీ**




పరిగి, జూన్ 04 (ప్రజాజ్యోతి) : ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని రాపోలు గ్రామ క్లస్టర్ ఏఈఓ దివ్య అన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహ కారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని, భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడు తుందని తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుందని అన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని, కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదని తెలిపారు.

రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, వెంకటేష్, ఈశ్వరయ్య,

సామెల్, ఉపాధి హామీ అసిస్టెంట్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు.



మోమిన్ పేట్ జూన్4 ప్రజా జ్యోతి ) తెలంగాణ శాసనసభ స్పీకర్ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే జనహృదయనేత గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మర్పల్లిమండలుమార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి. సీనియర్ నాయకుడు సురేందర్ దుర్గం చెరువుమాజీ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వేమారెడ్డి. మాజీ సొసైటీ డైరెక్టర్ పల్లె ఆనందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌసుద్దీన్ రమేష్ మైబు తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు

## ఘనంగాస్పీకర్ జన్మదినవేడుకలు శుభాకాంక్షలు తెలియజేసిన తాండూర్ శాసనసభ్యులు బుయ్యానిమనోహర్ రెడ్డి

**ఏఎంసిచైర్మన్, సొసైటీ వైస్ చైర్మన్**



బషీరాబాద్ జూన్ 04 ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అసెంబ్లీ స్పీకర్ కు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## దుష్యంత్ శ్రీధర్ తో రాంరాజ్ కాటన్ భాగస్వామ్యం




హైదరాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి) : ఆధ్యాత్మిక వారసత్వాన్ని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఆచార్య పంచకం పంచెకు ప్రాచుర్యం కల్పించే లక్ష్యంతో సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం, విస్తృత ఆధిపత్యం, ప్రాచీన జ్ఞానాన్ని సమకాలీన సాందర్భ్యానికి అనువదించిన కృషికి ఘన బహుమతులను పొందిన దుష్యంత్ శ్రీధర్ తో విలక్షణమైన భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు రాంరాజ్ కాటన్ సాంస్కృతిక వ్యవస్థాపకులు కెఆర్.నాగరాజన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దుష్యంత్ శ్రీధర్ భారతీయ ఇతిహాసాలు, గ్రంథాలపై తన తెలివైన ఉపన్యాసాల ద్వారా తరతరాల ప్రేక్షకులను ప్రేరేపించి, నిమగ్నం చేసి, సాంస్కృతిక సంరక్షణ రంగంలో ఒక విశిష్ట స్వరంగా నిలబడ్డారని పేర్కొన్నారు. రామరాజ్ కాటన్ అనేది పంచె పర్యాయ పదంగా నిలిచిన సంస్థ అన్నారు. భారతదేశం అంతటా 4 వేల రకాల పంచెల తయారీ, విక్రయ కార్యకలాపాల్లో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఈ విస్తృత శ్రేణిలో పంచకచం పంచె గురువులు, ఆచార్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించ బడుతుందన్నారు. ఏపీ, తెలంగాణతో పాటు దక్షిణ భారత దేశాన్ని దాటి, ఈ ఉత్పత్తిని ప్రపంచ వేదిక పైకి తీసుకెళ్లడం తమ లక్ష్యంగా అనుకున్నప్పుడు దుష్యంత్ శ్రీధర్ సహజ ఎంపికగా నిలిచారని పేర్కొన్నారు. ఇది సనాతన ధర్మం, భారతీయ సాంస్కృతిక వారసత్వం, శాస్త్రీయంగా ధరించగలిగే స్థిరత్వం పట్ల పరస్పర గౌరవాన్ని సూచించే రెండు ఆధ్యాత్మిక శక్తుల సమ్మేళనం అన్నారు. దుష్యంత్ శ్రీధర్ మాట్లాడుతూ దేశ సంస్కృతిని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి, నేటి యువత సాంప్రదాయ దుస్తులను ధరించి మన పూర్వీకులు జీవించిన విలువలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# అత్తాపూర్‌లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్

# ఘనంగా ప్రారంభం

## ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్



హైదరాబాద్, జూన్ 4(ప్రజా జ్యోతి): అత్తాపూర్ లోని నలందా నగర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాన్య శ్రీ ప్రకాష్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యత గల ప్రాథమిక విద్యను అందించడానికి ఈ తరహా విద్యాసంస్థలు అవసరమని అన్నారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీమతి శ్వేతా మరియు శ్రీ రవి గారిని అభినందించిన ఆయన, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తాను అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ టి. మల్లేష్ ముదిరాజ్ గారు హాజరై స్కూల్ నిర్వహణను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీపీసీసీ కి చెందిన శ్రీ ఎం. భాస్కర్ గౌడ్ గారు



మరియు శ్రీ ఎం. రవీందర్ గౌడ్ గారు, నలందా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ గారు మరియు కమిటీ మెంబర్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని, స్కూల్ విజన్ మరియు మిషన్‌ను మెచ్చుకుని తమ మద్దతును ప్రకటించారు.

ఈ ప్రారంభోత్సవం సందర్భముగా , స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదుల్ని వేస్తుందన్న నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి



తాండూర్ జూన్ 4 ప్రజా జ్యోతి :- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల భూ సమస్యలను పరిష్కారం చేసుకోవడం కోసం ఇదో మంచి అవకాశం మని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా ముందుకు వెళుతు ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యలను పరిష్కరించటం కోసమే ఈ కొత్త చట్టం తీసుకొచ్చారని చెప్పారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అలాగే తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలపై అనుక్షణం ఆరా తీస్తున్నారని చెప్పారు. ఇంతటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించడం రైతులందరూ కూడా అదృష్టంగా భావిస్తూ రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కోరారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి




కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) : ఆంధ్రప్రభ పాత్రికేయు లు దాసరి రాహుల్ తల్లిదండ్రులు కీర్తిశేషులు దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. బుధవారం దాసరి రాహుల్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఉగాది శివ చౌదరి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ వేసవిలో మండుటెండలో ప్రతిరోజు 800 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నా దాసరి రాహుల్ ను అభినందించారు. అలాగే ఇంకనుండి ప్రతి శనివారం తల్లిదండ్రుల పేరుపై అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దాసరి రాహుల్ తెలిపారని అన్నారు. వారు చేస్తున్న సేవకు వారి మిత్ర బృందం అదనపు బలం ఉందని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను మరిచిపోతున్న నేటి సమాజంలో దాసరి రాహుల్ ముందుకు వచ్చి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి సేవలు స్మరిస్తూ, గౌరవిస్తూ సమాజాన్ని మేల్కొల్పే ఇలాంటి కార్యక్రమాలు చేయడం నిజంగా అభినందనీయం అని కొనియాడారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలి

## కృష్ణ ఎస్సై నవీద్









మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి): నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలంలోని కృష్ణ మండల కేంద్రంలోని విత్తనాలు %డ% ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్సై ఎస్ఎం నవీద్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు

## సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి




హుస్నాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి): గత పదేళ్ల కాలంలో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయమై మాట్లాడడం శోచనీయమని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. మండలానికి మొదటి విడుతలో 334 ఇండ్లు మంజూరయ్యాయని ఈ సందర్భంగా కేడం లింగమూర్తి తెలిపారు. మరో నెల రెండు నెలల్లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు మంజూరు చేస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంతో కృషి చేస్తున్నారని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు వస్తుండడంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామాలలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలను మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో సందర్శిస్తారని తెలియజేశారు.

# రైతన్నలకు లాభం

### నాణ్యమైన విత్తనాలతోనే సాధ్యం



**యాలాల్ జూన్ 4 ప్రజా జ్యోతి** నాణ్యమైన విత్తనాలతోనే రైతన్నలు అధిక దిగుబడి పొంది లాబాట బాటలో పయనిస్తారని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అర్జెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీత అన్నారు. బుధవారం యాలాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని తోకలకి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు లబ్ధిదారులకు వరి జొన్న కంది విత్తనాలు పొలంలో పరిశోధ నిమిత్తం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు నాణ్యమైన విత్తనాలను వాడి అధిక దిగుబడి పొందాలన్నారు. ప్రభుత్వం ప్రతి రైతు అధిక దిగుబడి పొందాడనే ఉద్దేశంతో నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలు

### భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు అభిమానులు





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 04(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ నిర్వహించి భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం అనంతగిరి అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు

# వధూవరులను ఆశీర్వదించిన మైనంపల్లి హనుమంతరావు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 4** కౌడిపల్లి లో జరిగిన పెళ్లికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సువాసిని రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు బుధవారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో కౌడిపల్లి కి చెందిన ఓబిలాస్ మంజుల రమేష్ గౌడ్ ల కూతురు అఖిల, ఊషమ్మ సత్యాగౌడ్ ల కుమారుడు శ్రీనివాస్ గౌడ్ ల వివాహానికి హాజరయ్యారు. ఆయన వెంట మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా, కిషోర్ గౌడ్, మక్బూల్ జక్కి వీరేష్ అరవింద్ నాయకులు ఉన్నారు.

# అంతరాలు లేని సమాజమే సీపీఐ లక్ష్యం

### కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్





**జగదేవపూర్: జూన్ 04(ప్రజాజ్యోతి)** భూమికోసం భుక్తి కోసం శ్రామిక జన విముక్తి కోసం సమ సమాజ స్థాపన దేయంగా అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత వంద సంవత్సరాలుగా పనిచేస్తుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) గజ్వేల్ మండల 17వ మహాసభ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఇందిరచౌక్ నుండి అంబేద్కర్ విగ్రహం గుండా కోలా అభిరామ్ గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు బట్టు దయానందరెడ్డి సీపీఐ పతాక ఆవిష్కరణ చేసి మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ హాజరై మాట్లాడుతూ... ఈ దేశంలో పీడితుల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులపై మేధావులపై ఉప చట్టాలను ప్రయోగిస్తూ జైలులో నిర్బంధిస్తున్నారని సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడం కోసం పాలక ప్రభుత్వాలను ప్రశ్నించనంత మాత్రాన ఈ దేశంలో ఉండకూడదనే ముద్ర వేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివార్ శక్తులు నిరంతరం దళితుల మీద ఆదివాసీల మీద ఈ దేశ ప్రజల మీద దాడి చేస్తూ మతం పేరుతో కులం పేరుతో కుట్రలు చేస్తూ మసీదులను చర్చిలను కూల్చాలని నినాదాలు ఇస్తూ కల్లోలాలను సృష్టిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో అంతరాలు లేని సమాజాన్ని నిర్మాణం చేయడం కోసం వంద సంవత్సరాల నుండి పోరాటం కొనసాగిస్తుందని పీడితుల పక్షాన నిలబడ్డ ఏకైక కమ్యూనిస్టు పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ అని తెలియజేశారు. మధ్య భారతదేశంలో ఛత్తీస్ గడ్ ఏఓబి ప్రాంతాలలో ఉన్న అపారమైన ఖనిజ సంపదలను కార్పోరేట్ పెట్టుబడిదారి వర్గాలకు అప్పజెప్పడం కోసం ఆపరేషన్ గ్రీన్ హంట్ అదే విధంగా ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసీలను గిరిజనులను నక్సలైట్ల పేర్లతో భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్ కౌంటర్లు చేస్తున్నారని అన్నారు. భారతదేశ పోరుగు దేశమైన పాకిస్తాన్‌తో యుద్ధం చేసే సందర్భంలో అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాళ్ళ కింద భారతదేశ ఆత్మగౌరవాన్ని నరేంద్ర మోడీ తాకట్టు పెట్టాడని మండిపడ్డారు. ఉగ్రవాదులతో పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్రభుత్వం యాభై ఏళ్ల నుండి ఈ దేశంలో అంతరాలు లేని సమాజం కోసం ఆదివాసుల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులతో శాంతి చర్చలు చేయకుండా ఈ మధ్య ఆ పార్టీ కేంద్ర కార్యదర్శిని ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేయడం సరైనది కాదని అన్నారు. ఈ దేశ ప్రజలపై యుద్ధం చేస్తూ అమిత్ షా నరేంద్ర మోడీ పెద్ద విజయాన్ని సాధించామని ప్రగల్భాలు పలుకుతూ వికృత చేష్టలు చేయడం బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలమే అని అన్నారు. స్వయంగా మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు జరపాలని కోరిన సందర్భంలో బిజెపి పార్టీ నరేంద్ర మోడీ అమిత్ షాలు ఆ విషయాన్ని ఎత్తకుండా ఆదివాసులను చంపుతున్నారని అన్నారు. కానీ పోరుగు దేశమైన పాకిస్తాన్‌తో ఆపరేషన్ సింధూరం చేయడం సరి అయింది, కానీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఏ విధంగా అయితే కుదుర్చుకున్నారో అదేవిధంగా ఆదివాసి ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తమ పార్టీ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఆలస్యం చేయకుండా ఆదివాసుల గిరిజనుల ప్రాంతాలలో సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి గజ్వేల్ ప్రాంతంలో ముంపు గ్రామాల బాధితుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఇప్పటికి ముంపు గ్రామాల బాధితుల యొక్క సమస్యలు కళ్ళకు కట్టినట్టు ఆర్ ఆండ్ ఆర్ కాలనీలకు వెళితే అర్థమవుతుందన్నారు. ఎంతోమంది తమ గూడును కోల్పోయి ఉపాధి అవకాశాలు లేకుండా వలస జీవులుగా వెళ్లి బ్రతికే పరిస్థితిని సృష్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఉద్యమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో అభంశుభం తెలియని అమాయక మహిళలను ఆసరాగా చేసుకుని ఒకరికి ఒకరూ పరిచయం లేని మహిళలను తీసుకువచ్చి ఒకగ్రూప్ గా మార్చి ఒకేరోజు మహిళా సంఘాల పేరుతో కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని మహిళలను చీటింగ్ చేసిన బ్యాంకు అధికారులు మహిళా సంఘం ఆర్పీ వెనుక ఉన్న అధికారులను ఎవరినైనా ప్రభుత్వం శిక్షించాలని కోరారు. జిల్లా అధికారులు దీనిపై పూర్తి విచారణ చేసి డబ్బులను రికవరీ చేయాలని అధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ పోరాటాల వల్లనే అనేక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. పార్టీని అన్ని గ్రామాలలో నిర్మాణం చేయడం కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త అహర్నిశలు పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్మాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ, మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టాపురం లక్ష్మణ్, ఎడల వనేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, శివలింగు కృష్ణ, జేరిపోతుల జనార్ధన్, నరసింహారెడ్డి, రామగల్ల నరేష్ ,హమాలీ సంఘం నాయకులు లక్ష్మణ్, కానుగుల రమణాకర్, మిట్టపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

# కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ఏర్పాటు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మర్యాదపూర్వం కలిసిన కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీని ఏర్పాటు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్ రోడ్) కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కృత్ఞతలు తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు. గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను సన్మానించి కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్) మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, గొండ్లల రవీందర్ గౌడ్, తీగల కృష్ణారావు, ముసలి బాలరాజ్, గుత్తికొండ వెంకట్రావు, అంకెనపల్లి రమేష్,

అరిగే శ్రీనివాస్, చేరుకుల రాజు యాదవ్, తూర్పటి కృష్ణవేణి, ఉప్పల విద్యాకల్పన, భాషిపాక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సూచనలు సలహాలు తీసుకొని

# నూతన విత్తన చట్టం అమలుకు చర్యలు తీసుకుంటాము.

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్.




**ప్రజాజ్యోతి జూన్ 04(గద్వాల డివిజన్)** నూతన విత్తన చట్టం 2025 రూపకల్పనలో ప్రజల సూచనలు తీసుకొని త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు.బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నూతన విత్తన చట్టం-2025"ముసాయిదా తయారికై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు జోగులంబ గద్వాల్ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ ఆర్గనైజర్స్ విత్తన కంపనిప్రతినిధులు డీలర్లు రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విత్తన చట్టం వల్ల విత్తనోత్పత్తిచేస్తున్న రైతులుపంటలు సాగుచేస్తున్న రైతులు నష్టపోతున్న తీరును దీన్ని నివారించాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు సభ ముందు ఉంచారు. దీనిలో భాగంగా కంపెనీ ప్రతినిధులు డీలర్లు రైతులు తమఅభిప్రాయాలను తెలిపారు. విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు తగిన గిట్టుబాయి ధర చెల్లిస్తే ఈ నాణ్యత ప్రమాణాలు పాటించవచ్చని తెలిపారు. ఆర్గనైజర్ల వ్యవస్తను చట్ట బద్దంచేయాలని,రైతులతో పండిస్తున్న ఆర్గనైజర్లకు కనీస విద్యార్హతలను పెట్టాలని వారికి లైసెన్సు ప్రభుత్వం ఇవ్వాలనిఅన్నారు. విత్తనోత్పత్తి చేస్తున్న ప్రతి రైతు వివరాలు(ఆర్గనైజర్ల ద్వారా/కంపెనీల ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా రిజిష్టరు చేసుకోవాలని నష్టం జరిగినప్పుడు ఈ వివరాలనురైతులకు సాయపడేలా ఉపయోగించాలన్నారు. మన రాష్ట్రంలో ఎక్కువగా అమ్మబడుతున్న ట్రూత్ ఫుల్ విత్తనాలకు బదులు





సర్టిఫైడ్ సీడ్ ను రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని అన్నారు. ఆడ,మగ పంటల ఉత్పత్తిలో / సాగులో రైతులు నష్టపోకుండా 'ప్రతి' సాగునువ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రిమెంటు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న చట్టంలోని శిక్షలను పెంచుతూ కఠినంగా ఉత్పత్తి దారులు,కంపెనీ,డీలర్లుకు అలాగే ఆర్గనైజర్లకు కూడా వర్తించేలా చేయాలన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఈ విత్తన చట్ట ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడంతో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.అందరి సూచనలు, సలహాలు కమిటీ పరిగణలోనికి తీసుకొని విత్తన చట్టంఏర్పాటుకావడంలో కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి. నర్సింహారెడ్డి కె.శివప్రసాద్ సంగారెడ్డి), యామ్.వి. నాగేశ్ కుమార్ ( డైరెక్టర్ సీడ్స్ పీజేటియు,అనిత డీడీఏ (సిడి.ఏ.హైదరాబాద్) రామంగానేయులు( ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సెంటర్ సస్టేనబుల్ అగ్రీకల్చర్ )జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ వ్యవసాయ శాఖ ఏడిఏ లు ఏఓలు,విత్తన కంపెనీ ప్రతినిధులు డీలర్లు రైతులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 4** కరెంట్ షాక్ తో పాడిగేదే మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండలం రాజిపేట లో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. రాజిపేట కు చెందిన భక్తుల యాద గౌడ్ పాడి గేదే ఉదయం మేత కోసం పక్కనే ఉన్న పంట పొలాల్లోకి వదిలారు. దీంతో సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ఎల్ టిలైన్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెంది. పడిగేది విలువ రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

# యువకుడు అదృశ్యం.. కేసు నమోదు



**నర్సాపూర్ జూన్ 04(ప్రజాజ్యోతి)** ఇంట్లో నుండి బయటకు వెళ్లిన యువకుడు తిరిగి రాకపోవడంతో అదృశ్యం కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎస్సై లింగం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి నర్సాపూర్ మండలం తుల్జారంపేట తాండ కి చెందిన పాతులోత్ సంతోష్ (28) కుటుంబ కలహాల మధ్య తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై మార్చ్ 3న అంజాద రాత్రి 10 గంటల సమయానికి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు చుట్టుపక్కల మరియు బంధుమిత్రుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.

# పాత అలవాట్లను పక్కన పెట్టి నిబద్ధతతో పనిచేయండి

## అందరికీ అండగా ఉంటా... ఆపదలో ఆప్తుడిగా వస్తా..!

## వంద రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):** వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు. గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు. పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో కిసాన్ మేళ

## కిసాన్ మేల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

## హుస్నాబాద్ ఏసిపి సదానందం



**హుస్నాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి):** ఈనెల 6, 7, 8, తేదీలలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ జరుగు కిసాన్ మేల సందర్భంగా మంత్రులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనే అవకాశం ఉన్నందున ఏర్పాటు చేసే స్థలాన్ని హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్ ఎస్ఐ మహేష్ తోకలసి పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సదానందం మాట్లాడుతూ కిసాన్ మేల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే రైతులు కూడా పోలీసు వారి సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. వీఐపీలు మరియు రైతులు గ్యాలరీ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ మహేష్ కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వచ్చే ప్రజాప్రతినిధులకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గ్రామ రెవెన్యూ సదస్సుతో సమస్యల పరిష్కారం:రెవెన్యూ ఆర్ఐ మదన్



**సిర్గాపూర్ జూన్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం అవుతాయని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్ అన్నారు. బుధవారం మండలంలోని ముబారక్ పూర్ గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన రెవెన్యూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ఈ మేరకు ప్రజల సందేహాలను అధికారి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చిరుతపులి దాడిలో ఆవు దూడ మృతి



**కల్హేర్ జూన్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామ శివారులో ఆవు దూడను చిరుతపులి దాడి చేసి చంపింది. గ్రామానికి చెందిన జుమ్మ బీరు గౌండ రోజు మాదిరిగా తన పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చారు. ఉదయం వెళ్లి చూడగా ఆవు దూడను చిరుతపులి దాడి చేసి చంపి తిన్నది. బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కలాలి క్రిష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## మతి స్థిమితం లేని వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే తెలుప గలరు: ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ జూన్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గౌడ్ గామ చౌరస్తా నుండి వంగ్దాల్ చౌరస్తాలో మతి స్థిమితం లేని వ్యక్తి తిరుగుతూ... సిర్గాపూర్ పోలీసులకు కనిపించాడు. అతని పేరు, వివరాలు అడిగితే చెప్పడం లేదని అందజా వయసు 25 సం" ఉంటాడని, డిప్రెషన్ లోకి వెళ్ళి ఇలా ఐ ఉంటడని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఈ వ్యక్తి కుటుంబ సభ్యులు, ఇతని ఎవరైనా గుర్తు పడితే వెంటనే ఎస్సై వెంకట్ రెడ్డి ఫోన్ నెంబర్ 8712656759, పోలీస్ స్టేషన్ నంబర్ 8712661857 లకు తెలియ పరుచాలని కోరారు.

## శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :**కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లోని ఈనాడు కార్యాలయం దగ్గర గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు ల ఆహ్వానం మేరకు శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ తో పాటు పాత్రికేయ మిత్రులు ఇప్ప రాకేష్, దాడే వెంకట్, ముని, గొర్లి శంకర్ రావు, కే మోహన్ రావు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాద్ తీసుకొని అన్న ప్రసాదం స్వీకరించి ఆ అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు.

## కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు సకాలంలో

# నిర్వహించకపోవడం వల్ల సమస్యలు

### ఎమ్మెల్యే శ్రీగణేష్



స్థానికులతో మాట్లాడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్ .4 ( ప్రజా జ్యోతి )** కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడం వల్ల కాలనీలలో చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. బుధవారం ఐదవ వార్డు జ్యోతి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. కాలనీవాసులు తమకు కనీస అవసరాలు అయిన చెత్త సేకరణ, నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, భూగర్భ డ్రైనేజీ సక్రమంగా లేకపోవడం తదితర పనులను బోర్డు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిపించుకుని వారి సమస్యలను వివరించి త్వరగా వీటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం కాలనీ వాసులతో అయన మాట్లాడుతూ బోర్డు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ఇలాంటి చిన్న చిన్న పనులను కూడా ఎమ్మెల్యే పట్టించుకోవలసి వస్తుందని అన్నారు బోర్డు ఎన్నికలు నిర్వహించినట్లయితే ప్రతి వార్డుకు ఒక ప్రజా ప్రతినిధి ఉంటాడని, అతను ఇలాంటి చిన్న చిన్న సమస్యలను బోర్డు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని, గతంలో ఇక్కడ వార్డు సభ్యులుగా, నామినేటెడ్ సభ్యులుగా పని చేసిన వారు పదవులపై ఉన్న శ్రద్ధను ప్రజలకు సేవ చేయడంలో చూపించలేదని, అందుకే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు ఇప్పటికైనా ప్రజలు కూడా ఆలోచించుకుని వారికి అందుబాటులో ఉండే వారిని ఎన్నికలలో ఎన్నుకుంటే ఈ సమస్యలు ఉండవని, నేను నిత్యం అందుబాటులో ఉంటానని,

అలాగే బోర్డు ఎన్నికలు నిర్వహించినట్లయితే సమర్థులకు, నిత్యం అందుబాటులో ఉండే వారికి ఓట్లు వేసి గెలిపించుకోవాలని కాలనీ వాసులకు సూచించారు.

## ప్రజల చెంతకే రెవెన్యూ సదస్సులు

### భూ భారతితో భూసమస్యలు పరిష్కారంచేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య







**చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజల చెంతకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డులో ఎమ్మార్వో కృష్ణయ్య నేతృత్వంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామస్తుల నుంచి 82 దరఖాస్తులను స్వీకరించారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నయాబ్ తాసిల్దార్ రాజేంద్ర నేతృత్వంలో రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ప్రజల చెంతకే రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి భూ సమస్యల దరఖాస్తుల స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అన్నారు. గ్రామాలలో ప్రజలంతా భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, శేరి సాయిరెడ్డి, ఉపేందర్ సింగ్, మోసిన్, పాండు, నర్సిములు, కన్న, సంజీవ, మైపాల్, శేఖర్, రవి, సునీల్ గ్రామస్తులు పాల్గొన్నారు.


**రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలు**

చేవెళ్ల మండల పరిధిలో ఎమ్మార్వో నేతృత్వంలో న్యాలట, నయాప్ తాసిల్దార్ నేతృత్వంలో కమ్మెట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## యెన్కెపల్లి పేదల భూములు గోశాలకు

# కేటాయిస్తే ఊరుకునేది లేదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**మొయినాబాద్: జూన్ 4(ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 180 విస్తీర్ణం 99 ఎకరాల భూమిని పరిశీలించి భూమి సాగు చేసుకుంటున్న పేద రైతులతో మాట్లాడడం ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి వార్డుకు సంబంధించిన సర్వేనెంబర్ 180 విస్తీర్ణం 99 ఎకరాల పేదల భూమిని గోశాలకు కేటాయించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు ,పేదలు బడుగు బలహీన వర్గాలు దశాబ్దాలుగా ఆ భూమిలో సాగు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని అలాంటి భూమిని ప్రైవేట్ గోశాలలకు కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు రైతులందరూ ప్రభుత్వానికి గతంలో పన్నులు కూడా కట్టారని ఆ పన్నుల ఆధారంగా పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు, 2013 భూసేకరణ చట్ట ప్రకారం గ్రామంలో గ్రామ సభ పెట్టి రైతుల అభిప్రాయం తీసుకోవాలని కానీ ప్రభుత్వం రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ మీ భూములు ప్రభుత్వం గోశాల కేటాయించిందని చెప్పడం సరైనది కాదన్నారు, యెన్కెపల్లి రైతులకు సిపిఎం పార్టీ ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు, ప్రభుత్వం వెంటనే యెన్కెపల్లి గ్రామ పేదలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, మండల నాయకులు ప్రభుదాస్ యెన్కెపల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ

# భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

**ఎస్టీసీ ఎం.మోహన్ రావు**

**స్కౌట్ మాస్టర్ల బేసిక్, అడ్వాన్స్ శిక్షణ పొందిన స్కౌట్స్ గైడ్స్**



సికింద్రాబాద్, జూన్ 4 (ప్రజాజ్యోతి) : బేసిక్, అడ్వాన్స్ కోర్సులలో శిక్షణ పొందిన మాస్టర్లు విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తయారు చేసి, స్కౌట్స్ ను స్కౌట్ ఉద్యమంలో ఉన్నత స్థానానికి ఎదిగేలా చేయాలని భారత్ స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ట్రైనింగ్ కమిషనర్ (ఎస్టీసీ) ఎం.మోహన్ రావు ఆకాంక్షించారు. బుధవారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని భారత్ స్కౌట్స్ గైడ్స్ జిల్లా కార్యాలయంలో 7 రోజుల పాటు జరిగిన స్కౌట్ మాస్టర్ల బేసిక్ మరియు అడ్వాన్స్ శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ శిబిరంలో సికింద్రాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి మొత్తం 34 మంది పాల్గొనగా అడ్వాన్స్ కోర్సులో 8 మంది లేడీ స్కౌట్ మాస్టర్లతో కలిపి 19 మంది, బేసిక్ కోర్సుకు ముగ్గురు లేడీ స్కౌట్ మాస్టర్లతో కలిపి 15 మంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో వంట, పాయినేరింగ్, సిగ్నల్స్, ఉడ్ క్రాఫ్ట్ సైన్స్ లతో పాటు స్కౌటింగ్ లోని పలు అంశాలను మాస్టర్లు నేర్చుకున్నారు. చివరి రోజు ఉదయం సర్వమత ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా లీడర్ ఆఫ్ ది కోర్సు అడ్వాన్స్, ఎస్టీసీ మోహన్ రావు మాట్లాడుతూ.... ఈ సెలవు రోజుల్లో ఉపాధ్యాయులు వారం రోజుల పాటు తమ కుటుంబాన్ని వదిలి ఈ శిక్షణకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం లీడర్ ఆఫ్ ది కోర్సు బేసిక్ కోర్సు, సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ చందర్ మాట్లాడుతూ... విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చి దిద్దేందుకు స్కౌట్ ఉద్యమం ఎంతో ఉపయుక్తమైనదని, బేసిక్ కోర్సు లో శిక్షణ పొందిన మాస్టర్లకు తన అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో అసిటెంట్ లీడర్ ట్రైనర్ రవి కిరణ్ చారి, హిమాలయ ఉడ్ బ్యాడ్జ్ హోల్డర్లు సల్మాన్, గౌరీనాథ్, రాజు, విష్ణు ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, రమేష్ లాల్, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ మల్లేశ్ ఈ శిబిరంలో తమ వంతు సహకారాన్ని అందించారు.



# మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం ఆది శ్రీనివాస్ కు వినతి

**మున్నూరు కాపులకు పేరు చివర గుర్తింపు ఉండాలి**

కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వములో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు



బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల బాలరాజు, పగడాల వెంకటేష్ పాల్గొన్నారు.

# బోయినపల్లి ఆయప్ప దేవాలయం నిర్మాణ భూమిపూజ

**ఆయప్ప దేవాలయం నిర్మాణ భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న జంపన ప్రతాప్ ..**



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్ 4

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆరవ వర్డ్ పరిధిలోని బోయినపల్లి రాయల్ ఎనక్లేవ్ లోని అయ్యప్ప తీర్ధ క్షేత్రం లో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ ,కపిల్ బారాబరీ అద్వర్యం లో బుధవారం ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ ఘనంగా నిర్వహించారు , . కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ , పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల ముఖ్య నాయకుల సమక్షంలో వేద పండితులు కేరళ శ్రీకేష్ సబారినాద్ నేతృత్వం లో ఆలయంలో గణపతి హెూమం, మృతుంజయ హెూమం,సుదర్షన హెూమంతో పాటు వాస్తు పూజలను శా స్త్రోకంగా ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ఆలయాల నిర్మాణంతోనే ఆధ్యాత్మిక, భక్తిభావం పెరుగుతుందన్నారు. దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో సిహెచ్ వినోద్ కుమార్, భానుప్రసాద్, సంజయ్ బండారి,వెంకట్ రాములు,గురుస్వామి బుచి రెడ్డి,ధర్మెవా గురు స్వామి,మెడికల్ శ్రీనివాస్ గురు స్వామి,జె గౌడ్ గురు స్వామి,వివిధ పార్టీల నాయకులు శివనరాయన అయప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదోడి లో గల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో అమెజాన్ కంపెనీ సహకారంతో సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...పారిశుధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం రోజూ తెల్లవారుజామున నుంచి కష్టపడుతున్నారు.వారివల్లే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి.పారిశుధ్య కార్మికులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, సుమన్,రాజు,శ్రీను, యాదయ్య, గోవింద్,జిహెచ్ఎంసీ సిబ్బంది భారత, కిస్తయ్య, మల్లేష్,,అమెజాన్ సంస్థ ప్రతినిధులు,పారిశుధ్య కార్మికులు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**బీజేపీ నాయకుడు తిరుపతి ..**

**కూకట్ పల్లి వాటర్ బోర్డ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు కు మెమోరాండం**

**అందజేస్తున్న బీజేపీ నాయకుడు తిరుపతి ..**



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . జూన్ .4 ( ప్రజా జ్యోతి ) ప్రజా సమస్యలు పరిష్కరించాలి అని ఓల్డ్ బోయిన్పల్లి బస్తీలలో డ్రైనేజీ సమస్యలు, డ్రైనేజీ పూడికతీతల విషయమై బుధవారం కూకట్ పల్లి వాటర్ బోర్డ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు ను కలిసి న బీజేపీ నాయకుడు వినతిపత్రాన్ని అందజేశాడు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. డ్రైనేజీ పుడిగతీతలు నెలల తరబడి తీయకపోవడం తీసిన మురుగు చెత్త నెల తరబడి రోడ్లమీద వదిలేయడం వలన బస్తీలలో ఈగలు దోమల వలన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది అని అన్నారు పాత డ్రైనేజీ వ్యవస్థ వలన రోడ్లమీద మురుగునీరు ప్రవహిస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది అని ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు , నూతన డ్రైనేజీ నిర్మాణం చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు సానుకూలంగా స్పందించిన అయన అతి త్వరలోనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. అంతే కాకుండా 119 డివిజన్ లో పన్నులు వాసులు చేస్తున్న ఓ ఇద్దరు సిబంది అక్రమాలకు పాలు పడుతున్నారని జోనల్ కమిషన్ కు ఇటీవల ఫిర్యాదులు చేయడం జరిగింది అని ఈ క్రమం లో స్పందించిన అధికారులు సదరు సిబందిని ఈ ప్రాంతం నుండి బదిలీ చేసి వారి స్థానం లో వినోద్ అనే అధికారిని నియమించడం సంతోషకరమని అన్నారు , ఈ సందర్భముగా అధికారులకు దన్యవాదాలు తెలిపారు .

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 04 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న స్ట్రీట్ లైట్స్ పలు సమస్యలపై మేయర్ ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ.. ప్రసంగించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజనులో పలు సమస్యలు అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు.

## సభాపతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించి తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా పదవి చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అయిన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అందించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎంపీ కుటుంబంపై చేవెళ్ల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు.

# నిండు ప్రాణాన్ని బలికొన్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### సరదాగా సైకిల్ తొక్కుతుండగా రోడ్డు ప్రక్కనే ఉన్నా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో బాలుడి మృతి

### కంచె ఏర్పాటు చేయాలని అనేకమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న వీడని నిర్లక్ష్యం

### జడ్చర్ల మున్సిపాలిటీలో ఘటన

**జడ్చర్ల జూన్ 04 ప్రజా జ్యోతి** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఓ బాలుడి ప్రాణాలను బలిగొంది. సైకిల్ తొక్కుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కి తగిలి విద్యుత్ షాక్ తో బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం..జడ్చర్ల మున్సిపాలిటీలోని మూడో వార్డులో గల సరస్వతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్క రాఘవేందర్ ఇద్దరు కుమారులు తెరవ సైకిల్ పై సరదాగా సైకిల్ తొక్కుతూ వెళ్తున్న క్రమంలో సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు పార్కు పక్కనే రోడ్డుమీద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో శ్రేయాన్స్ అనే (10)బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గమనించిన కాలనీవాసులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో అప్పటికే శ్రేయాన్స్ మృతి చెంది ఉండడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఆడుతూ పాడుతూ సరదాగా ఉండే బాలుడు ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్ కు గురి కావడంతో కాలనీవాసులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో కాలనీలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఎన్నో రోజులుగా విద్యుత్ వైర్లు తేలి ప్రమాదకరంగా మారాయని పలుమార్లు జంతువులు మూగ జీవాలు కూడా విద్యుత్ షాక్ కారణంగా చనిపోయాయని సంబంధిత విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు



విన్నవించిన ఫలితం లేకపోయిందని దీంతో స్థానిక ఎమ్మెల్యేకు కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు తెలిపారు. కాగా ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కంచ ఏర్పాటుకు తానే డబ్బులు సమకూరుస్తానని కంచ ఏర్పాటుకు పనులు చేయాల్సిందిగా విద్యుత్ అధికారులకు మృతుడి తండ్రి అయిన బొక్క రాఘవేందర్ అనేక మార్లు కోరిన కూడా విద్యుత్ అధికారులు స్పందించలేదని తన మాట విని విద్యుత్ అధికారులు కంచ ఏర్పాటుకు ముందుకు వచ్చి ఉంటే నేడు తన కుమారుడు తమకు దక్కేవాడని తండ్రి బొక్క రాఘవేందర్ కాలనీవాసులతో చెబుతూ బోరున విలపించాడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నేడు షాక్ కు గురై బాలుడు మృతి చెందాడని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఘటనపై పోలీసులు దర్యాప్తు



చేస్తున్నారు.

**బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి**

జడ్చర్ల మున్సిపాలిటీలోని సరస్వతి నగర్ కాలనీలో నివాసముండే కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్క రాఘవేందర్ సింగ్ కుమారుడు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి సీ. లక్ష్మారెడ్డి బాధిత ఇంటికి వెళ్లి శ్రీకాంత్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి బొక్క రాఘవేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న వయసులోనే బాలుడు విద్యుత్ ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఇలాంటి సమయంలో గుండె ధైర్యం చేసుకొని కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని రాఘవేందర్ కు ధైర్యాన్ని ఇచ్చారు విద్యుత్ అధికారులు వెంటనే ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కంచ ఏర్పాటు చేయాలని మరి ఎక్కడ కూడా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు ఆయన వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడిగల్ యాదయ్య కౌన్సిలర్ సతీష్ కోట్ల ప్రశాంత్ రెడ్డి నందకిషోర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రనిల్ చందర్ రామ్మోహన్ శ్రీకాంత్ ఇంతియాజ్ రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# అమ్మో మళ్లీ దొంగతనం

### చేతులు శుభ్రం చేసుకునే లోపే లక్ష రూపాయలు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):** బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకొని భోజనం చేద్దామని ఓ హొటల్లో చేతులు శుభ్రం చేసుకునే లోపే గుర్తు తెలియని వ్యక్తులు తమ చేతివాటం చూపించి లక్ష రూపాయలతో అక్కడి నుండి పరారైన సంఘటన బుధవారం మధ్యాహ్నం మఖ్తల్ లో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం మందిపల్ గ్రామానికి చెందిన కుర్వ నాగప్ప అనే రైతు యాసంగిలో పండించిన వడ్లు అమ్మిన డబ్బులు అకౌంట్లో పడడంతో యూనియన్ బ్యాంక్ మఖ్తల్ బ్రాంచ్ లో లక్ష రూపాయలు డ్రా



చేసుకొని రైతు కుర్వ నాగప్ప నారాయణపేట క్రాస్ రోడ్ సమీపంలో ఉన్నటువంటి సీబీఐ,హెచ్డిఎఫ్సి బ్యాంకుల ముందు ఉన్న ఎస్ఆర్ఎస్ హొటల్లో భోజనం చేసేందుకు వెళ్లి చేతులు కడుక్కునే లోపే గుర్తు తెలియని వ్యక్తులు లక్ష ఇరవై వేల రూపాయలను ఎత్తుకెళ్లినట్టు బాధితుడు తెలిపారు. రైతు చేతులు కడుకునే లోపు డబ్బులు లేకపోవడంతో అదే ప్రాంతంలో స్థానికులతో కలిసి వెతికి చూసిన ఎవరు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రంగంలోకి దిగిన పోలీసులు హొటల్ పరిసరాలలోని సిసి ఫుటేజ్ లతో పాటు యూనియన్ బ్యాంకు లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# ప్రైవేట్‌లో "ఫీ జులుం"

**సీబీఎస్సీ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న పాఠశాలలు**

**ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్**




**చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి):**ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీ జులుం అరికట్టాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్ల డివిజన్ వ్యాప్తంగా ఎటువంటి అనుమతి లేకుండా, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు కార్పొరేటు స్కూళ్లను సీజ్ చేసి వాటిని నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని పిడిఎస్ యు చేవెళ్ళ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ ఎంఐఎస్ కి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేష్ లు మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ పేర్లతో అనుమతులు లేనప్పటికీ స్కూల్ యొక్క పేరు రికగ్నైజేషన్ ఒకటి ఉంటే స్కూల్ పేరుకు చివరన ఇంటర్నేషనల్ స్కూల్ అని తగలేసి తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేటు స్కూళ్లను మూసివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిస్టిక్ ఫీజు రెగ్యులేటర్ కమిటీ అనుమతి లేకుండా 2025- 26 అకాడమిక్ ఇయర్ కు ముందు అడ్మిషన్లు తీసుకుంటూ తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్లపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లను వెంటనే ప్రతి ప్రైవేటు కార్పొరేటు స్కూల్లలో అమలు చేయాలని , దానితోపాటు ప్రతి ప్రైవేటు స్కూల్ కార్పొరేట్ స్కూల్ తమ యొక్క ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లో పెట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఏ ఒక్క స్కూలు కూడా అమలు చేయడం లేదని ఇలాంటి స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సీబీఎస్సీ అనుమతి లేకుండా సిబీఎస్సీ పేరు మీద విద్యార్థులను మోసం చేస్తున్న స్కూళ్ల యొక్క గుర్తింపు రద్దుచేసి విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు

# కరెంట్ షాక్ తో 4 గేదెలు మృతి

**నాగర్ కర్నూల్ – 04 జూన్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురంగ్రామంలో విద్యుత్ షాక్ తో గేదెలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన మైనగాని రాముడు తండ్రి మాసయ్య కుటుంబ పోషణ నిమిత్తం 4 గేదెలతో బతుకు జీవనము సాగిస్తున్నాడు.రోజు వారి దినచర్యలో భాగంగా మంగళవారం తన 4 గేదెలను మెపడానికి గ్రామ శివారులో గల రంగనాయకుల దేవస్థానం దగ్గర లోని చాపలగుంతల వద్ద వ్యవసాయపొలం లో మేత కు వెళ్లిన నాలుగు గేదెలు కరెంట్ షాక్ తొ కుప్ప కూలి మృతి చెందాయి.విధ్యుత్



శాఖ వారి నిర్లక్ష్యం కారణంగా గేదెలు చనిపోయాయిని, వ్యవసాయ పొలములో అక్కడక్కడ కరెంట్ స్థంబాలను బదులు గుంజలు పాతి కరెంట్ వైర్లు ఏర్పాటు చేయడంతో అటు వైపు వెళ్లిన గేదెలు ఒక్క సారిగా గుంజలకు తగిలి వైర్ కింద పడి 4గేదెలు కరెంట్ షాక్ తో చనిపోయాయని,ఇది పూర్తిగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం జీవనోపాధి కోల్పోవడం జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కొక్క గేదే విలువ 1లక్ష వరకు ఉంటుందని మొత్తం 4 లక్షలు నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా 28వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురంలో ఘనంగా వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానంలో 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఈ మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగడంతోపాటు 5వ తారీఖు చివరి రోజు కావడంతో చండీ హెూమం ఉంటుందని తెలియజేశారు ప్రతిరోజు ఉదయం సుప్రభాతము నిత్య భిషేకము అర్చనా హారతి మధ్యాహ్నము అన్నదాన కార్యక్రమాలు సాయంత్రం పడిపూజ నిర్వహించ బడుచున్నవని అని ఆలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తజన సందోహం రావటంతో ఎంతో ఆనందంగా ఉన్నదని ఆలయ చైర్మన్ ఎం విటల్ యాదవ్ అధ్యక్షులు జి దాసు గౌడ్ ఈ సందర్భంగా అన్నారు ఈ



కార్యక్రమంలో వి ఆనందరావు

జి అరవింద్ గౌడ్ ఇరగవరపు రత్నమాల ఈ కృష్ణారావు శ్రీకాంత్ యాదవ్ భాస్కరరావు గుండం సత్యనారాయణ గుమ్మిడి కృష్ణారెడ్డి గూడూరు సంజీవరెడ్డి

ఎన్ గోవర్ధన్ రావు ఎం ప్రేమ్ రాజ్ సాయి రిషికేష్ యానాల కృష్ణారెడ్డి శివకుమార్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గోట్లమిట్ట గ్రామ శాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్ ఎన్నిక

**కోహెడ, జూన్ 04 (ప్రజా జ్యోతి):** గోట్లమిట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.గ్రామ పెద్దలు,



కార్యకర్తల సమక్షంలో జరిగిన సమావేశంలో రాచూరి శ్రీనివాస్‌ను గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నాంపల్లి వెంకయ్య, కార్యదర్శిగా చిలుపూరి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా కందుకూరి రాములు బాధ్యతలు స్వీకరించారు. పార్టీకి కొత్త ఉత్సాహం కలిగేలా గ్రామస్థాయి కమిటీ ఏర్పడినట్టు స్థానిక నేతలు తెలిపారు.పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయిలో మరింత బలపరిచే దిశగా నూతన కమిటీ పనిచేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ రాజేశ్వరి**

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 04(ప్రజా జ్యోతి):** విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లిం , క్రిస్టియన్,సిక్కులు, జైనులు, బుద్దిస్ట్, పార్శీలు ) ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకం (సీయం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ) క్రింద దరఖాస్తులు ఆహ్వానించనైనదని జిల్లా



మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు. డిగ్రీ ( ఇంజనీరింగ్ ) లో 60శాతము మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు పీజీ లో 60 శాతము మార్కులు వచ్చి డాక్టరేట్ (పీహెచ్డీ) చేయాలనుకునే వారు మాత్రమే అర్హులు. అన్ని అర్హతలు ఉన్నవిద్యార్థులు ఆన్ లైన్ ధ్వారా తేది 01.06.2025 నుండి 30.06.2025 వరకు సాయంత్రం. 5.00 లోపు ఆన్ లైన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోగలరని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

**పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు**

**చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.





పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన వారిలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా అధైర్య పడొద్దు



**నంగునూరు (ప్రజా జ్యోతి )**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన రంగు రాహుల్ గౌడ్ మరియు సంపంగి రాఘవేంద్ర ప్రమాదవశాత్తు వేరు వేరు రోడ్డు ప్రమాదాలు మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్నా వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పంగ మల్లయ్య ఇటీవలే గుండె పోటు తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటా అని దైర్యం చెప్పారు.మాజీ సర్పంచ్లు పంగ కుమారస్వామి,దుంబల శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్,తాళ్ళపల్లి నరేష్,ప్రశాంత్,చిన్న,సంపత్ పాల్గొన్నారు

## జర్నలిస్ట్ రజనీకాంత్‌ను పరామర్శ

**సిద్దిపేట: ప్రజాజ్యోతి జూన్ 04** జాతీయ తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ అనగొని రజినీకాంత్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి గురువారం వారి నివాసంలో పరామర్శించారు. అధర్య పడొద్దు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు



## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 04:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో వివాహం జరిగిన జర్నలిస్ట్ తిరుమలేష్ బామ్మర్ది శివన్న,శ్రావణి ల పెళ్లి వేడుకకు తిరుమలేష్ ఆహ్వానం మేరకు దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ హాజరయ్యారు.నూతన అవధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ,వివాహం అనేది అన్ని విషయాలలో ఘనమైనదని తెలిపారు. వారి జీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.తేనేటి విందులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు దానయ్య, జర్నలిస్టులు కిరణ్, గోపాల్,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

### సర్క్యులర్ జారీ చేసిన డి.ఈ.ఓ రమేష్ కుమార్

### టీయూడబ్ల్యూజే (హెచ్ 143) వినతిపై స్పందించిన డిఇఓ



**నాగర్ కర్నూల్, జూన్ 04 ప్రజా జ్యోతి** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఇద్దరికీ ఉచిత విద్యను అందించే విధంగా బుధవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ సర్క్యులర్‌ను జారీ చేశారు.మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( హెచ్-143) యూనియన్ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు సర్కులర్ జారీ చేయాలని కోరిన వెంటనే మరుసటిరోజే ప్రొసీడింగ్ ఆర్.సి నెంబర్ 8/2057/2025 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సర్క్యులర్ జారీ చేయడం జరిగింది.ఈ సర్క్యులర్ నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట,కొల్లాపూర్,కల్వకుర్తి,నాగర్ కర్నూల్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తుంది.జర్నలిస్టుల పిల్లల చదువు కోసం సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా విద్యాధికారికి టియుడబ్ల్యుజే (హెచ్ 143) జిల్లా అధ్యక్ష -కార్యదర్శులు చంద్రశేఖర్ రావ్, రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్,కార్యదర్శి సత్యనారాయణ, యూనియన్ నాయకులు శేఖరాచారి,ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజులు కృతజ్ఞతలు తెలిపారు.

**యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు**

జర్నలిస్టుల పిల్లలకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) యూనియన్ నాయకులు సంప్రదించి సర్క్యులర్ ను జారీ చేయించడం పై జిల్లాలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు జీవో వర్తించే

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

### భూకబ్జాల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలి

### క్షేత్రస్థాయిలో భూ సమస్యలన్నీ పరిష్కరించాలి



**యాచారం, జూన్ 4 (ప్రజాజ్యోతి):** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం మావోయిస్టులు, ఆదివాసి గిరిజన ప్రజలపై సాగిస్తున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. రాగన్నగూడలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం కమిటీ సమావేశం నిర్వహించారు. యాదయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. భూ భారతి పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని అన్నారు. అనేక మంది ప్రజల అసైన్డ్ ప్రభుత్వ భూములను ఇప్పటికీ ధరణిలో ఎక్కించక పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వెంటనే ఆన్లైన్లో ఎక్కించి పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం, ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ కమిటీ సభ్యులు, ఎం సత్యనారాయణ, కే అరుణ్ కుమార్, కే శ్రీ రామ్ మూర్తి, కే శారద, బి శంకరయ్య, పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

### కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్



**నాగర్ కర్నూల్,, జూన్ 04ప్రజా జ్యోతి** ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ దోస్త్ మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు జూన్ 6వ, తేదీలోపు సెల్ఫ్ రిపోర్టింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఇంకా,మొదటి విడతలో దరఖాస్తు చేయనివారు ఈ నెల 8వ, తేదీ వరకు రెండో విడతలో దోస్త్ వెబ్‌సైట్ ద్వారా డిగ్రీ అడ్మిషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసే సమయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, విద్యార్థులు నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను సంప్రదించి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ సాయంతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య,అర్హత గల అధ్యాపకుల బోధన వల్ల గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉత్తమ విద్యను అభ్యసించాలని కోరారు. ఈ విద్యాసంవత్సరం నుండి నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు టైప్ రైటింగ్ తో పాటు పోటీ పరీక్షల (%ూజ, ==దీ% తదితర రాష్ట్ర,దేశ స్థాయి కోసం ప్రత్యేక శిక్షణ ఉంటుందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.అంతేకాక, డిగ్రీ అడ్మిషన్లకు ఏవైనా సందేహాలు ఉంటే 9010396939-9492172455 నెంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

# బీజాపూర్ హైవేపై ప్రమాదం

### కారు ట్రాలీ వాహనం

### ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలు

**చేవెళ్ళ జూన్ 04(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద- బస్తేపూర్ గేట్ల మధ్యలో రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం జూన్ 4 న దండు రాజు తండ్రి నారాయణ బస్తేపూర్ గ్రామం, చేవెళ్ల మండలం మధ్యాహ్నం అందాజ 01.30కి తన స్నేహితుడు శ్రీనివాస్ తండ్రి కృష్ణారెడ్డి, చంపాపేట్ హైదరాబాద్ నివాసి. రాజుకు ఫోన్ చేసి దామరగిద్ద గేటు వద్ద తను నడుపుతున్న కార్ కు అశోక్ లీలాండ్ వాహనం వేగంగా అజాగ్రత్తగా వచ్చి డీ కొని యాక్సిడెంట్ అయిందని, తను ప్రస్తుతం చేవెళ్లలోని విజయ హాస్పిటల్ లో ఉన్నామని శ్రీనివాస్ కు రాజుకు తెలిపారు. విషయం తెలిసి రాజు విజయ హాస్పిటల్ కి వెళ్లి జరిగిన ప్రమాద వివరాలు శ్రీనివాస్ ను అడిగారు. ఓనర్ శ్రీనివాస్ ఎం జి కంపని కార్ బేరింగ్ నెంబర్ %ఝా11జుఇ% 5577లో నలుగురితో కలిసి హైదరాబాద్ నుండి





వికారాబాద్ వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో దామరగిద్ద గేట్ దాటాక మధ్యాహ్నం అంజాద 01.00 గంటలకి వికారాబాద్ వైపు నుంచి వేగంగా అజాగ్రత్తగా అశోక్ లీలాండ్ ఆటో %దీ= చీశ్ యా07ఖదీ% 2486 వచ్చి శ్రీనివాస్ నడుపుతున్న ఎంజి కారును కుడివైపున ఢీ కొట్టినాడు. ఈ ఘటనలో కారులో ఉన్న నలుగురు శరీర భాగాలకు రక్త గాయాలయ్యాయని



శ్రీనివాస్ పిర్యాదు చేయమని రాజును కోరగా, ఈ ఘటనపై రాజు చేవెళ్ళ పోలీసులకు పిర్యాదు చేశారు. కాగా పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గంజాయి సేవిస్తుండగా ముగ్గురి నిందితుల అరెస్టు




**చేర్యాల,జూన్4(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,చేర్యాల పోలీసులు కలిసి రైడ్ చేయగా గంజాయిని పడేసి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకొన్నట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను తెలిపారు.సింగసారం మహేష్,రంగు రాజు,సార్ల నవీన్ లను విచారించగా హైదరాబాద్ దూల్పేటలో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చామని తెలిపారన్నారు. వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను మరియు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఎల్ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ

గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల నుండి, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి షి టీమ్ పోలీసులు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):** బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ బస్టాండ్ లో షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు, బస్సులలో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీ కెమెరాల ఉపయోగం, రోడ్డు భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చెన్నయ్య మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చుయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల దగ్గరకు కూర్చున్నప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా నేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### కంటి ఆపరేషన్ కోసం 25 మందిని

### ప్రత్యేక బస్సులు హైదరాబాద్ కు తరలింపు






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):** బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక ఏరియా ఆస్పత్రిలో నేత్రం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో 50 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి కంటి పరీక్షలు చేయగా అందులో 25 మందికి కంటి ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్ కు తరలించడం జరిగిందని సేవా నేత్రం కమ్యూనిటీ ఐ కేర్ ఆప్టికల్స్ ప్రొప్రైటర్,డిప్లొమా ఆప్టోమాలజీ అసిస్టెంట్ జావీద్ తెలిపారు. కంటి ఆపరేషన్ కొరకు తరలించిన పేషెంట్లందరికీ ఉచితంగా చికిత్స,రవాణా,మందులు, భోజన వసతి కల్పిస్తామని, కంటి ఆపరేషన్ అనంతరం ఫాలో అప్ ట్రీట్మెంట్ కూడా అందిస్తామన్నారు. ఇకముందు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్రం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

**కృష్ణ ఎస్సై నవీద్**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి): బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలంలోని తెలంగాణ,కర్ణాటక సరిహద్దుల్లోని కృష్ణ బ్రిడ్జ్ బోర్డర్ చెక్ పోస్ట్ కృష్ణ ఎస్సై ఎస్ ఎం నవీద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా సరిహద్దులోనీ బోర్డర్ చెక్పోస్టు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని,వాహనాల నెంబర్లను రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గోవులను అక్రమంగా అక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఎవరైనా పశువులను తరలిస్తే వాటికి సంబంధించిన వెటర్నరీ డాక్టర్ ఆమోదించిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఖాజీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు

**నిరుపేదల ఇండ్ల కల నెరవేరుతుంది:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు**

**ముఖ్యమంత్రికి ఖాజీపూర్ గ్రామం రుణపడి ఉంటుంది:సి.చంద్రప్ప**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్04: నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి అధికారులు ముగ్గు వేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప మాట్లాడుతూ మద్దూర్ మండలంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి ఎవ్వరు కూడా అధైర్య పడదని అన్నారు.నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నిజం చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి,కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుముల తిరుపతి రెడ్డికి ఖాజీపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,వీరారెడ్డి,మండల హౌసింగ్ ఎ ఈ, ఎంపీడీవో నరసింహారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి షాజిల్,జంగంబాబు,గ్రామ పెద్దలు మరియు యువకులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,నాయకులు,తదితరలు పాల్గొన్నాం



# రద్దు చేసిన భూములకు పట్టాలు పునరుద్ధరించాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**భూభారతి సదస్సులో సిపిఐ ఆధ్వర్యంలో వినతి**



చేర్యాల,జూన్4(ప్రజాజ్యోతి): పోతిరెడ్డిపల్లి గ్రామంలో దళితులకు కేటాయించిన పట్టా భూములను పునరుద్ధరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో దళితులతో కలిసి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2002 సంవత్సరంలో వెనుకబడిన తరగతులైన దళితులకు కడవెరుగు రెవెన్యూ పరిధిలోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దళితులకు 453 సర్వే నెంబరులో ఒక్కొక్కరికి ఎకరం చొప్పున 70 ఎకరాల భూమిలో 70 మందికి పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. నాటి నుంచి భూములు చదును చేసి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత భూములను గుంజుకొని పట్టాలను రద్దు చేయడంతోపాటు ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నిరుపేదలైన దళితులకు ఇచ్చిన వ్యవసాయ భూముల పట్టాలను పునరుద్ధరించాలని నిరుపేద దళితులకు తిరిగి భూములు అప్పగించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఐలయ్య స్పందించి ఉన్నతాధికారులకు పూర్తి నివేదిక అందజేసి న్యాయం జరిగేటట్లు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు జంగిలి యాదగిరి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యురాలు పొన్నబోయిన మమత, కొక్కొండ బాలవ్వ, దుబ్బాక కలవ్వ, కొక్కొండ మల్లమ్మ,

లింగంపల్లి లక్ష్మి, కొక్కొండ రానవ్వ, దుబ్బాక నరసమ్మ, ల్యాగల కనకవ్వ,

బందేని పుష్ప, దుబ్బాక జవవ్వ, కొక్కొండ సుగుణ, కొక్కొండ మల్లమ్మ, ఆగపేట శోభ, లింగంపల్లి అండవ్వ, కొక్కొండ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ డిమాండ్**




జద్చర్ల జూన్ 04 ప్రజా జ్యోతి సిద్దిపేట పట్టణ కేంద్రంలో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ నేతృతంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ పలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డి ఏ లు వెంటనే విడుదల చేయాలి. జడ్పీఎఫ్ ( జడ్ పి ఎఫ్) పెండింగ్ మొత్తాలు వెంటనే చెల్లించాలి. మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు ఆమోదించి చెల్లింపులు చేయాలి.

కొత్త పి ఆర్ సి తక్షణం ప్రకటించాలి. ఈ సమస్యలు పరిష్కరించకపోతే, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

## ఎనిమిది లక్షలు ఎల్ఓసి అందజేత

**వినికిడి లోపాలతో బాధపడుతున్న బాలుడి నీ చూసి చలించిన ఈ ఎన్ టి డాక్టర్ ప్రణయ దీపిక హృదయం**

**స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జూన్ 04: అలంపూర్ నియోజక వర్గం ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన,కుమ్మరి రాముడు కుమారుడు బద్రీనాథ్.కి పుట్టుకతోనే చెవులు వినపడకపోవడంతో మాటలు రావడం లేదు అని అలంపూర్ మాజీ శాసనసభ్యుడు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో సంపత్ కుమార్ కుమార్తె ఈ ఎన్ టి,డాక్టర్ ప్రణయ దీపిక సూచనల మేరకు కోఠి ఈ ఎన్ టి ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి కృషి చేసింది.అందుకు గాను సంపత్ కుమార్ ప్రభుత్వంతో మాట్లాడి బాలుడికి వినికిడి యంత్రాల కొరకు 8,00,000/-రూపాయల ఎల్,ఓ,సి నీ మంజూరూ చేయించి సంబంధిత కాపీని సంపత్ ఎస్.ఎ.సంపత్ కుమార్ కుమార్తె డాక్టర్ ప్రణయ దీపిక కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, కాంగ్రెసు నాయకుడు మదు నాయుడు,కలిసి వారికి ఎల్ ఓ సి కాపీని అందించడం జరిగింది.

## పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం





వనపర్తి ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ వనపర్తి బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు సన్మానం చేశారు. వనపర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు భార్గవి, శ్రీవాణి, సిద్ధార్థ్, వినయ్ కుమార్, కృష్ణ మనోహర్, ప్రవీణ్ లను పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ నిర్వాహకులు శాలువాతో పాటు, షీల్డ్, సర్టిఫికెట్లు ఇస్తూ ఘనంగా సత్కరించారు. విద్యార్థులు పై చదువులను కూడా అంతే రీతిలో చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు రిలయన్స్ ట్రెండ్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ట్రెండ్స్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం







## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, జూన్ 04ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం తాడూరు మండలం,తెల్కపల్లి మండలాలకు చెందిన 96 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే . కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ పథకాలు ప్రజా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనమని పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కావద్దని ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు,ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని,ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చినా,మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,వినోద్,ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి

## హాస్పిటల్ ముందు ధర్నా



**నాగర్ కర్నూల్, జూన్ 04 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రవేట్ హాస్పిటల్లో ప్రసవం కోసం వచ్చిన వనిత అనే బాలింతకు డాక్టర్లు వైద్యం అందించగా ప్రసవంలో అబ్బాయి జన్మించాడు.బాలింతకు ఇన్ఫెక్షన్ కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి రిఫర్ చేయగా బాలింతను తీసుకుని గాంధీ ఆస్పత్రికి చేరేలోపు బాలింత వనజ మరణించింది.మరణించిన వనజ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు.వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పెబ్బేరు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**వనపర్తి ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):** పెబ్బేరు పట్టణం 1వ వార్డుకు చెందిన దాదాపు 30మంది పార్టీ శ్రేణులు, మహిళలు బుధవారం కాంగ్రెస్ నాయకులు గంధం ఉత్తంకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళాభివృద్ధికి, నిరుపేదల అభ్యున్నతికి పాటుపడి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై నేడు పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు గంధం రాజశేఖర్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి'కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న రైతులకు ప్రొసీడింగ్స్ జారీ



## :ఆర్ఐ అమరేందర్,శ్రీనివాస్ గౌడ్

## ఖాజీపూర్ గ్రామంలో 10 మంది రైతులకు ప్రొసీడింగ్స్ పంపిణీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి: జూన్04:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆర్ఐ అమరేందర్ పరిశీలించి భూభారతి కార్యక్రమంలో గ్రామస్థాయిలో దరఖాస్తు చేసుకున్న 26 మందికి గాను 10 మందికి ప్రొసీడింగ్స్ జారీ చేశారు.జారీ చేసిన ప్రొసీడింగ్స్ లో కొన్ని తిరస్కరిం చబడినవి కొన్ని పరిష్కరి ంచబడినవి.ఇంకా కొంతమంది రైతులకు ప్రొసీడింగ్స్ రావాలి అవి త్వరలో ఇస్తామని ఆ రైతు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి ఇంటికి వెళ్లి అర్ఐ.అమరేందర్ ,శ్రీనివాస్ గౌడ్,ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.రైతులు భూ సమస్యలు ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఐ అమరేందర్,శ్రీనివాస్ గౌడ్ సూచించారు.భూభారతిలో కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.భూభారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న కూడా కొందరి సమస్యలు పరిష్కారం కాలేదని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మా దరఖాస్తులను పరిశీలించి మాకు న్యాయం చేయాలని ఖాజీపూర్ గ్రామ రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ధారూర్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలు,



**ధారూర్ జూన్ 4(ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లొళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్,యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఆఫీస్,యాత్ర గౌడ్,చంద్రమౌళి,పోటరి చెన్నయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ

## దాదాపుగా 18 లక్షలు విలువచేసే మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు




**నాగర్ కర్నూల్, జూన్ 04 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లాలో గత కొన్ని నెలల నుండి మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన బాధితులకు పిలిపించి రికవరి చేసిన దాదాపుగా 18 లక్షలు విలువచేసే 100 మొబైల్ ఫోన్లో బుధవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బాధితులకు అందించడం జరిగింది.మొబైల్ ఫోన్లను రికవరి చేసి అప్పగించిన జిల్లా ఎస్పీ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.